## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ ఇన్‌స్పెక్టర్లు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 9,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో పోలీసు సిబ్బందికి కల్పించిన పదోన్నతుల్లో భాగంగా పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖరబాబు ఎన్టీఆర్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సర్వీసు ప్రాతిపదికన అర్హతను బట్టి ముగ్గురిని హెడ్ కానిస్టేబుల్ నుండి అసిసెంట్ సబ్ ఇనస్పెక్టర్లుగా పదోన్నతులు కల్పించి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో వీరందరూ శుక్రవారం పోలీస్



కమీషనర కార్యాలయంలో సిపిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదుగా నూతన భాధ్యతలను స్వీకరించారు. ఎస్.మురళీకృష్ణ–ఎఎస్ఐ–1659, సి.హెచ్.ఉ మామహేశ్వరరావు–ఎఎస్ఐ–1637, ఎం.ఏలేశ్వర మెహర్‌బాబు – ఎఎస్ఐ–1611. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పదోన్నతులు పొందిన సిబ్బందికి అభినందనలు తెలియచేశారు.

## సామినేనికు సత్కారం

గంపలగూడెం జనవరి 9, ప్రభాతవార్త: గంపలగూడెం మండలంలోని గాదవారిగూడెం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ నిర్మాణానికి సహకరించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను ను ఆ గ్రామ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. గ్రామానికి ఎమ్మెల్యే తరపున రూ 30 లక్షలు, సామినేని ఉదయభాను సహకారంతో రూ 75 లక్షలు మంజూరు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి



సహకరించిన ఉదయభాను గ్రామస్తులు తరపున ఆయన ఘనంగా సన్మానించారు. గంపల గూడెం మండల జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## నేడు ఎ కొండూరులో ఎంపి కేశినేని,కలెక్టర్ లక్ష్మీశ పర్యటన

**ఎ కొండూరు, జనవరి 9, ప్రభాతవార్త :** విజయవాడ ఎంపి కేశినేని చిన్ని కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టిఆరన జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 10న శనివారం ఎంపి కేశినేని చిన్ని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తిరువూరు ఆర్డీవో కె.మాధురి పాల్గొని పంపిణీ చేస్తారని ఎంపి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఎ కొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉదయం 10 గంటలకు ఏరాపటు చేసిన పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని ఎంపి ఆఫీస్ వర్గాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్‌డిఎ కూటమి నాయకులు కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మండల మరియు గ్రామ పార్టీ నాయకులు పాల్గొంటారని ఎంపి ఆఫీస్ వర్గాలు తెలిపాయి.



కిడ్నీ బాధితుల పౌష్టికాహారం పంపిణీ (ఫైల్ ఫొటో )

## ఖాళీ డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి : వీఎంసి సిబ్బంది

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 9,ప్రభాతవార్త:** ఖాళీ డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వీఎంసి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కోసం ఫ్రైడే డ్రై డే నిర్వహణతో ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం అయోధ్యనగర్,కొత్త ఆర్‌ఆర్‌పేట, గవర్నర్‌పేట,లబ్బీపేట ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు వీఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజలు వారి ఇళ్ళల్లో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ,దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఇంటి పరసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలనానరు.



కూలర్లు,ఫ్లవర్‌వాజులు,పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్లు, మలేరియా ఇనస్పెక్టర్లు,మలేరియా సిబ్బంది, ఎఎన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 9,ప్రభాతవార్త:** నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉండేందుకు,ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సజావుగా శాంతి భద్రతలు పరిరక్షించడానికి సెక్షన్ 30 యాక్ట్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలుపరుస్తున్నట్లు సిపి రాజశేఖరబాబు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు అమల్లో ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట పరిధిలో ఎటువంటి సభలు,సమావేశాలు,ఊరేగింపులు,నిరసనలు,ధర్నా కార్యక్రమాలను పోలీసు వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని,నిషేధాజ్ఞలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## 12న అతావుల్లా బాబా దర్బారన అండ్ దర్గాలో రజ్జబ్ ఖీర్‌పూరి ప్రసాదం అన్న సమారాధన వితరణ

**ఎ కొండూరు, జనవరి 9, ప్రభాతవార్త :** సగె ఖాక్ పాయె ఔలియా వ నఖీబుల్ ఔలియా సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరి బొగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు అతావుల్లా బాబా దర్గా అండ్ దర్బార్‌లో ఈ నెల 12న హుజూర్ హజరత్ సయ్యదిన ఇమామె జాఫర్ సాదిఖ్ (ర.అ) వారి రజ్జబ్ ఉత్సవాలను ఘనంగా వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా భారతదేశం నలుమూలల నుండి కులమతాల కతీతంగా పాల్గొనే బాబా వారి వేలాది భక్తులకు దివ్య అన్న సమారాదన ఖీర్‌పూరి ప్రసాదం (కజ్జికాయల పండుగ) సోమవారం ఉదయం 6 గంటల నుండి వరకు ఖీర్‌పూర్తి ప్రసాద వితరణ జరుగుతుందని పీఠాధిపతి ఖాజా బాబా తెలిపారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఖాజా బాబా మాట్లాడుతూ జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలెహివసల్లం వారి వంశీకులు, 6వ ఇమాంగా చరిత్ర ప్రసిద్దులైన మహాత్ములు సయ్యదినా హజరత్ ఇమామె జాఫర్ సాదిఖ్ (ర.అ) వారి పేర ప్రపంచ వ్యాప్తంగా ఈ దివ్య సమారాధన జరుగుతుందని వేలాదిగా తరలివచ్చే భక్తులు ఈ రజ్జబ్ వేడుకల్లో పాల్గొని న్యాజ్ కార్యక్రమం నిర్వహిస్తారని ఖాజా బాబా తెలిపారు. జాఫర్ సాదిఖ్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దబ్బాకుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ


**వత్సవాయి, జనవరి 9, ప్రభాతవార్త :** దబ్బాకుపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ఎన్టీఆర్ విగ్రహాన్ని అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం



పరిటాల శ్రీరామ్ మాజీ మంత్రి నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణ కోసం జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు, మక్కపేట, చిట్యాల, లింగాల వత్సవాయి మీదుగా దబ్బాకు పల్లి గ్రామానికి భారీ ఊరేగింపుగా తరలివచ్చారు. ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. ఆ అంశం గాని ఆవిష్కరణ చేస్తున్న సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల ప్రభాకర్ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారు. ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలుగు ప్రజల గుండెచప్పుడు ఆయన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ చేయడం తమకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు. ఇదే రోజు 1982లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. ఈ రోజునే తాను విగ్రహావిష్కరణ చేయడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన స్ఫూర్తితో ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ ఎన్టీ రామారావు అంటే పేద ప్రజల దైవమన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక చైతన్య స్ఫూర్తి అని తెలుగు ప్రజల ఆత్మగౌరవం అని అన్నారు. కార్యక్రమంలో వత్సవాయి, జగ్గయ్యపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కట్ట నరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, దబ్బాకుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పెట్టాల శ్రీనివాసరావు, వెచ్చా. శ్యాము, పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుగొలనులో భోగి పండ్ల వేడుకలు

**గంపలగూడెం జనవరి 9, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు అత్యంత గొప్పవని, వాటిని కాపాడు పోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విశ్రాంత ఎంఈఓ వీ శేశిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెనుగలను శిరిడి సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో భోగిపండ్ల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తలలపై మంచి శనగలు, రేగి పండ్లు, పూలతో కలిపిన భోగి పండ్లు తలలపై పోసి ఆశీర్వదించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగిన వివిధ పోటీలలో పదిమంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఊటుకూరు నారాయణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు వెదురు వెంకటరెడ్డి, చావా నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## పిల్లి మాణిక్యరావు మాదిగతో మర్యాదపూర్వక కలయిక

**తిరువూరు, జనవరి 9, ప్రభాతవార్త :** నాడు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో తనదైన శైలిలో కీలక పాత్ర పోషించి,జాతికి సేవలందించి శుక్రవారం ప్రభుత్వంలో "ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్"గా, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన నా సోదర సమానులు అన్న "పిల్లి మాణిక్య రావు మాదిగ"ను గుంటూరు,తాడేపల్లి లిడ్ క్యాప్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మార



బత్తుల గోపాల్ మాదిగ,హైకోర్టు న్యాయవాది చాట్ల రాజశేఖర్ గారు, మిత్రులు దొండపాటి భానుమూర్తి తదితరులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.

## నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**గంపలగూడెం జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని ఊటుకూరులో శుక్రవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తునికిపాడు పరమేశ్వరి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార



కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షురాలు కంచర్ల శశికళ క్లబ్ అభివృద్ధి అంశాలపై వివరించారు. క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతోపాటు స్థానిక పద్మనాభుని సర్వేశ్వరరావు, కాజా నాగేశ్వరరావు, వేముల ప్రకాష్, బాబ్జి, వజనేపల్లి. మురళీమోహన్, కాజా శ్రీనివాసరావు, కోట. శ్రీనివాసరావు, వాసవి, వనిత, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**గంపలగూడెం, జనవరి 9, ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోడి పందాలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ వీ రాజకుమారి హెచ్చరించారు. శుక్రవారం గంపలగూడెం ఎస్ఐ కిరణ్ ఆధ్వర్యంలో కోడిపందాలు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరమని అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సంక్రాంతి పండగ అంటూ జూధాలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. యువతను కోడిపందాల వైపు దృష్టి సారించకుండా ఆటపాటలు క్రీడల వైపు మళ్ళించాలని తాసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ సరస్వతి, ఎస్సై అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాలయ బేబీకేర్ కొత్త డీవీసీ ఆవిష్కరణ

**అమరావతి, జనవరి 9, ప్రభాతవార్త :** శిశువుల తొలి శీతాకాలానికి భరోసా ఇవ్వడానికి 'హమ్ హోనే హీ నహీ దేంగే' పేరిట రూపొందించిన తల్లుల సహజ ఆందోళనను హృద్యంగా ప్రతిబింబించే కొత్త డిజిటల్ వీడియో కమర్షియల్ (డీవీసీ)ని ఆవిష్కరించినట్లు హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ ఎన్వీ చక్రవర్తి తెలిపారు. చలికాలంలో చల్లని, పొడి వాతావరణంలో తమ బిడ్డ మృదువైన చెంపలు, సున్నితమైన చర్మాన్ని ఎలా కాపాడుకుంటారో భావోద్వేగంగా చూపిస్తామన్నారు. శిశువులకు శీతాకాలంలోనే కాక భవిష్యత్తు అంతా మృదువైన, సురక్షితమైన, ప్రభావవంతమైన సంరక్షణ హామీని ఇస్తుందన్నారు.

## సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గంపలగూడెం జనవరి 9 ప్రభాతవార్త: సహకార సంఘ ఉద్యోగుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని టిడిపి ఎన్టీఆర్ జిల్లా రైతు కొన్ని రోజులుగా సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె చేయడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. స్థానిక కేడీసీసీ బ్యాంకు



సంఘ సీనియర్ నాయకులు చెరుకు వీరారెడ్డి అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరంలో కూర్చొని వీరారెడ్డి సంఘీభావం తెలిపారు. దాళ్వా నాట్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో గత వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై చెరుకు వీరారెడ్డి సంఘీభావం తెలిపి పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జానపాటి వెంకటేశ్వరరావు, సహకార సంఘం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన లంబాడాల సమస్యలపై ఎస్టీ కమీషన్ మెంబర్ జైహుస్సేన్‌ను కలిసిన గిరిజన సంఘం రాష్ట్ర నేత గోపిరాజు

**ఎ కొండూరు, జనవరి 9, ప్రభాతవార్త :** నేషనల్ ఎస్టీ కమీషన్ మెంబర్ జైహుస్సేన్‌ను విజయవాడలో రాష్ట్ర గిరిజన సంఘం నాయకుడు బి.గోపిరాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా రేపూడి తండా గ్రామం పంచాయతీ పరిపాలన సౌలభ్యం కోసం ప్రత్యేకంగా గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలని రేపూడి తండా గ్రామ పంచాయతీకి స్మశాన వాటిక లేక



కలుసుకుఅన్నరు. ఈ సందర్భంగా గోపిరాజు శుక్రవారం ఎ కొండూరులో మీడియాతో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో విస్తరించిన ఉన్న కిడ్నీ మహమ్మారి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని అలాగే గిరిజన లంబాడాలు సాగుచేస్తున్న అటవి భూములకు పట్టాలు మంజూరు చేసే విధంగా గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారానికి జైహుస్సేన్ దృష్టికి తీసుకెళ్లినట్లు గోపిరాజు తెలిపారు. అలాగే గిరిజన లంబాడాలు చాలా అవస్థలు పడుతున్నారని అధికారుల నిర్లక్ష్యం వల్ల గిరిజన లంబాడాలకు తీవ్ర నష్టం జరుగుతుందని గిరిజనులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేటట్లు కమీషన్ కృషి చేయాలని నేషనల్ ఎస్టీ కమీషన్ మెంబర్ జైహుస్సేన్‌కు వివిధ సమస్యలతో మెమోరాండాన్ని గిరిజన సంఘ రాష్ట్ర నాయకుడు బి.గోపిరాజు, బి.సుగుణ, జై.కృష్ణ, బి.రెడ్డి, బి.భీమ్లానాయక్ తదితరులు అందచేసిన వారిలో ఉన్నారని గోపిరాజు శుక్రవారం ఎ కొండూరులో మీడియాకు తెలిపారు.

## ఘనంగా రేపల్లె ఉత్సవం

**గంపలగూడెం జనవరి 9, ప్రభాతవార్త:** ధనుర్మాసం 25వ పాశురం సందర్భంగా శుక్రవారం గంపలగూడెంలో రేపల్లె ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఐవిఎఫ్, కొల్లా నాగేశ్వరరావు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ భజన మందిరం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీకృష్ణుని ప్రతిమలు తలపై మోపుకొని ప్రదర్శన



చేశారు. భక్తులు కొల్ల కృష్ణకుమారి, దీప్తి తదితరులు పాల్గొన్నారు..

## అద్భుతఎడిషన్తో ముగిసిన బ్లెండర్స్‌ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025

**విజయవాడ, జనవరి 9, ప్రభాతవార్త :** బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025, తన అద్భుతమైన ఎడిషన్ తో ముగిసిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. గురుగ్రామ్, జైపూర్, కోల్కతాల వ్యాప్తంగా ఫ్యాషన్ అనుభవాలకు కొత్త ప్రమాణాన్ని నిర్ధారించిందని రాబోయే పరిణామాలకు నాంది పలికే ద వన్ ఎండ్ ఓన్లీ (ఒకే ఒక్కటి)ని సృష్టించిన ఈ టూర్ మూడు వినూత్నమైన కథనాలను సమర్పించిందని, భవిష్యత్విశ్వంలోకి గురుగ్రామ్ ఫ్యాషన్ ను చొప్పించిందన్నారు.

## ముగిసిన టై అండ్ డై శిక్షణా తరగతులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి7, ప్రభాతవార్త:** ఏఎన్‌యులోని ఒకేసనల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో వారం రోజులుగా సిఎస్‌ఆర్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత టై అండ్ డై శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు పాల్గొని శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవడం అభినందనీయం అన్నారు. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌ఆర్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ బి.బబిత, సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. యం.వెంకటరమణ, బిఎఫ్‌ఏ కోర్సు కోఆర్డినేటర్ పి.దేవకాంత్, అధ్యాపకులు వీరయ్య, శిక్షకురాలు రమ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

**తిరువూరు, జనవరి 9, ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదిన సందర్భంగా తిరువూరులోని మున్సిపాలిటీ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గద్దె



వెంకటరమణ దుస్తులు అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మనోజ 28 మంది కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాసరావు, నిమ్మలపూడి విజయకుమార్, గుర్రం నరసింహారావు పాల్గొన్నారు.

## పుష్పాంజలి రిథమ్స్ ప్రథమ శిష్యులకు సత్కారాలు

**విజయవాడ, జనవరి 9, ప్రభాతవార్త :** గాంధీనగర్ ఆశీష్ స్టూడియోలో పుష్పాంజలి రిథమ్స్ అధినేత మాస్టర్ రెంటచింతల లక్ష్మణ బాలాజీ కుమార్, ఇందిర వాణి దంపతులు వారి ఇనిస్టిట్యూట్ ప్రథమ శిష్యులకు మొమెంటోలు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టరేటు అవార్డు గ్రహీత ప్రముఖ వైద్యులు డాక్టర్ చింతలపూడి వెంకటేశ్వరరావును శాలువతో సత్కరించి, వారిచే



శుక్రవారం పుష్పాంజలి రిథమ్స్ ప్రథమ శిష్యులకు మొమెంటోలు అందించి శాలువలతో సత్కరించారు.

## కెనరా బ్యాంక్‌లో జీరో బాలన్స్ అకౌంట్

**విజయవాడ / అమరావతి, జనవరి 9, ప్రభాతవార్త :** స్థానిక ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడానికి యనమలకుదురులో కెనరా బ్యాంక్ ఓపెన్ చేశామని, జీరో బాలన్స్ అకౌంట్ అందిస్తామని కెనరా బ్యాంక్ జీఎం విజయలక్ష్మి అన్నారు. హౌసింగ్ లోన్, వెహికల్ లోన్లు అతి తక్కువ వడ్డీ రేటుకే ఇస్తామని, ఈ సేవలు వినియోగించుకోవాలన్నారు. బ్యాంకు మేనేజర్ రీ వి జు రాజేష్ నాయుడు మాట్లాడుతూ ఇక్కడి ప్రజలంతా తమ బ్యాంక్‌లో అకౌంట్ తీస్కొని బ్యాంక్



అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమానికి విజయవాడ కెనరా బ్యాంకు డిజిఎం రత్నాకర్ రావు, పలువురు డిఎం లు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

